ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ప్రశాంత ఒక 20 రోజులు పట్టి ఆ ఎకౌంట్లో డబ్బులు అనుకోండి వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా విధులు విర్వర్తించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల వ్యయ పరిశీలన, ఎస్ఎస్టి, వీడియోగ్రాఫర్స్, వీడియో విజుయల్ బృందాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వ్యయాల వివరాలను ఖచ్చితత్వంతో లెక్కించాలని, షేడో రిజిస్టర్లను నిర్వహించాలని, సహాయ వ్యయ పరిశీలకులు(ఏఈఓ.)లను ఆదేశించారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతి పైసా కూడా ఎన్నికల వ్యయంలోకే వస్తుందని, వాటిపై ఏఈఓలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల వ్యయం లెక్కింపులో పనిచేసే బృందాల నుంచి ఎప్పటికపుడు వివరాలు సేకరించాలని, వాటిని సంబంధిత పట్టికల ద్వారా ఎన్నికల వ్యయ రిజిష్టరులో నమోదుచేయాలని సూచించారు. పెయిడ్ న్యూస్ కు సంబంధించిన వ్యయ వివరాలను బి-16 ద్వారా ఎం.సీ.ఎం.సీ తెలియజేస్తుందని, వాటిని కూడా వ్యయంలోకి లెక్కించాల్సి ఉంటుందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా చేసే వాటిని కూడా పరిశీలించి ఎన్నికల వ్యయంలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. స్టార్ క్యాంపెయినర్లతో ప్రచారం నిర్వహించే వ్యయాన్ని పార్టీ, అభ్యర్థి ఖాతాలకు సమానంగా చూపాలని తెలిపారు. పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాల ఉమ్మడి ప్రచారంలో పాల్గొనే అభ్యర్థుల వ్యయాలను కూడా సమానంగా నమోదుచేయాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో అభ్యర్థుల వ్యయాల లెక్కింపుకు సంబంధించి సంబంధిత రిజిష్టర్లలో ఎప్పటికపుడు నమోదుచేసి, ఖర్చుల వివరాలను ఆయా వ్యయ పరిశీలకులకు అందజేయాలని తెలిపారు. ఈ విషయమై పలువురు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. అభ్యర్థుల, పార్టీల ఖర్చులకు సంబందించిన అంశాలపై 9381134602 /9381126301 నంబర్లకు ఫోన్ చేసి తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని వ్యయ పరిశీలకులు తెలిపారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారి సువర్ణ ఫణి, ఎంసిఎంసి సభ్యులు పి. గోవింద రాజులు, పి. రాములు, సహాయ వ్యయ పరిశీలకులు, వివిటి, ఎస్ఎస్టి బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట : ఎన్నికల దృష్ట్యా స్ట్రాంగ్ రూం, రిటర్నింగ్ అధికారి కార్యాలయాలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి అన్నారు. శనివారం సంబంధిత విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆర్వో మాట్లాడుతూ పాలకొండలోని స్ట్రాంగ్ రూం వద్ద ఈవియం యంత్రాల ర్యాండమైజేషన్, కమీషనింగ్, పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు ఉంటాయని, ఆ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ గోపాలకృష్ణ, ఏఈలు నీలిమ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఎన్నికల నిర్వహణలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గుర్ కరణ్ సింగ్ అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలుతో శనివారం వ్యయనమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలోఉన్న అభ్యర్థులు ప్రచారంలో నిర్వహించే ర్యాలీలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించి, అందులోని ప్రతి వ్యయాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా అశ్రద్ధ చేయరాదని ఆయన ఆదేశించారు. వ్యయ నమోదులో పాటిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, వ్యయ విభాగం నోడల్ అధికారి పి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాపమ్మవలస గ్రామంలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పాపమ్మవలస గ్రామంలో శనివారంనాడు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారంను అరుకు పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థి డాక్టరు తనూజా రాణి, పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావులు నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్ళి ప్రజలను కలిసి అందరికీ మేలు చేసిన వైఎస్ఆర్సీపీ అదినేత వైయస్ జగన్మోహన్రెడ్డికు మరో అవకాశం ఇవ్వాలని,అందరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేయుచున్న తమను గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వాదములను అందజేసారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడిబాబ్జీ, పోల ఈశ్వర నారాయణ, పోల సత్యనారాయణ,స్థానిక సచివాలయం కన్వీనర్లు రెడ్డి మురళి, శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసి గుల్ల సంతోషి కుమారీ ,గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, అప్పారావు, త్రినాధరావు, పోలినాయుడు, రెడ్డితాతబాబు, మోహనరావు, చింతల లక్ష్మణరావు, వుడమల గౌరునాయుడు, బుడత ముకుంద, బుడితి గౌరునాయుడు, గోపాల్, కురమాన శ్రీను, తదితరులతో పాటువివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావడంతో గ్రామంలోని ప్రచారం చేస్తున్న సమయంలో మరడాన త్రినాధనాయుడు అనేవ్యక్తికి ఆరోగ్యతనిఖీలుచేసి ఆరోగ్య నిమిత్తం సూచనలు తెలియజేశారు.

అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి రెండు నామినేషన్లు

విశాలాంధ్ర-పాడేరు : అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి మూడవ రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ, పి. ఓ వి. అభిషేక్ ఒక ప్రకటనలో తెలియ జేసారు. శనివారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. గొండ్వాన దండకారణ్య పార్టీ అభ్యర్థి చుంచు రాజాబాబు ఒక నామ పత్రాన్ని సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థి గెమ్మిలి కృష్ణారావు ఒక నామపత్రాన్ని దాఖలు చేసారు.

సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి అప్పలనర్శయ్యని గెలిపించాలి

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలం సోలభం పంచాయతీ పరిధిలో గల ఎస్.పెద్దబైలు.. చిలకలమామిడి, వనుబరంగిపాడు, డబ్బాగరువు, అంబలిమామిడి, మొండికోట పరిధిలో సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి అప్పలనర్శయ్యని గెలిపించాలని విస్తృతంగా ప్రసారం నిర్వహించినట్లు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోర్ర సర్బునాయుడు, సిపిఎం పార్టీ మండల నాయకులు పి.సంకయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్శయ్యను, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే ఈ గ్రామాల పరిధిలో పోడుభూములకు పట్టాలు, అంత్యోదయా కార్డులు, మంచినీరు, ఇల్లు సమస్యలు, డ్రైనేజీసమస్యలు, అంగన్వాడి బిల్డింగులు, స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఎంపీ అభ్యర్థి తరవున హామీ ఇస్తున్నాము. ఈ గ్రామాల ప్రజలంతా సుత్తి కొడవలి నక్షత్రం, హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరడమైనది. ఇందుకు గ్రామస్తులు మాట్లాడుతూ తప్పకుండా ఎంపీ అభ్యర్థి అప్పలనర్శయ్యను, గెలిపించుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కొర్ర సర్బునాయుడు, సిపిఎం పార్టీ మండల నాయకులు పి.సంకయ్య వార్డు మెంబర్ మ్మెలి రాము గ్రామస్తులు మర్రి అంజు గ్రామస్తులు పాల్గొన్నారు.

451 మంది ఏకలవ్య పాఠశాలల ప్రవేశ పరీక్షకు హాజరు

విశాలాంధ్ర-సీతంపేట : విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలోగల భామిని, మోలియపుట్టి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతుల్లో ప్రవేశాలకు సీతంపేట బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షను ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర శనివారం పరిశీలించారు. 490 మంది దరఖాస్తు చేసుకోగా 451 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పర్యవేక్షణ అధికారి సురేష్, ప్రిన్సిపాల్ తిరుపతి రాజు, గురుకులం సెల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కురుపాం నియోజకవర్గం బిజెపి ఎలక్షన్ ఇంచార్జ్ ఉమామహేశ్వరి.

విశాలాంధ్ర-గరుగుబిల్లి : తెలుగుదేశం, భారతీ య జనతా పార్టీ, జనసేన, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యముగా నాయకులు, కార్యకర్తలు, పని చేయాలని కురుపాం నియో జకవర్గ%శీ% భారతీయ జనతా పార్టీ ఎన్ని కల ఇన్చార్జి సవ్వాన ఉమామహేశ్వరి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు తుమ్మగుంట శంకర్రావు (రాము) అధ్వర్యం లో ముఖ్య నాయకులతో సమావేశమును నిర్వహించారు. ఈసందర్భంగా ఉమా మహేశ్వరి మాట్లాడుతూ అరకు పార్లమెంటు భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత తెలుగుదేశం పార్టీ తరఫున కురుపాం నియోజకవర్గ%శీ% ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తోయక జగదీశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు తమ శక్తి వంచన లేకుండా కృషిచేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఎన్నికల ప్రచారమును ప్రారంభించా లన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రజల్లోకి బిజెపి కమలం గుర్తును తీసుకెళ్లి అఖండ విజయంతో పార్లమెం టు అభ్యర్థి కొత్తపల్లి గీతను గెలిపించా ల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సమా వేశంలో బిజెపి నాయకులు సవ్వాన వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ కురుపాం అసెంబ్లీ నియోజక వర్గం విస్తారక్ బండి సత్యనారా యణ, మండల బిజెపి అధ్యక్షులు తుమ్మగుంట శంక ర్రావు తదిత రులు పాల్గొన్నారు.

మూడో రోజు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి మూడవ రోజు ఒక్క నామినేషన్ పత్రం రావడం జరిగిందని రంప చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ సమావేశపు హాలులో 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి రంపచోడవరం మండలం బూసిగూడెం పంచాయితీ కొత్త పాకలు గ్రామానికి చెందిన పల్లాల లచ్చిరెడ్డి తండ్రి పల్లాల సూరారెడ్డి అనేవారు ఒక్క నామినేషన్ పత్రాన్ని సమర్పించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ.జ్యోతికృష్ణ, తాసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తాసిల్దారులు యస్.వివి సత్యనారాయణ, బి.రాజు, శివ, రామకృష్ణ చైతన్య, విశ్వనాథ్, సరిత, బాలాజీ, శ్రీధర్, రవీంద్రబాబు, వీరభద్రరావు, సత్యనారాయణ, సీనియర్ సహాయ కులు లక్ష్మణరావు, పాలు బాబు అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

తెదేపా నాయకులు ఆనంద్, నాగభూషణం, లక్ష్మణ్

విశాలాంధ్ర-చింతపల్లి : తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను చింతపల్లిలో ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా చంద్రబాబు చిత్రపటానికి పూలు, పాలాభిషేకం చేశారు, అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల జీవితంలో 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషిచేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ తమ్మంగుల ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, బలపం మాజీ సర్పంచ్ గబులంగి అప్పారావు. నాయకులు వెలుసూరి సోమయ్య, భీమన్న, అప్పారావు, గేమ్మేల రమణ, అధికసంఖ్యలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా నాగభూషణ్ నామినేషన్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గంలో కొమరాడ మండలంలోని సోమినాయుడు వలస కు చెందిన మోసూరు నాగబూషణ్ అనే గిరిజన యువకుడు శనివారం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వి.వెంకట రమణకు అందజేశారు. నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతి యువకులు కు ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేవని బతుకు తెరువు కోసం యువత పట్టణాలకు వలసలు వెళ్లి పోవాల్సి వస్తుందని, వనరులు ఉన్న వాటిని యువత కి ఉపయోగం పడేలా చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు.

గిరిజన హక్కుల రక్షణకు కమ్యూనిస్టులే మూలం

సిపిఐ న్యూ డెమోక్రసీ అభ్యర్థి లచ్చిరెడ్డి

విశాలాంధ్ర-రంపచోడవరం : సీపీఐ న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా పల్లాల లచ్చి రెడ్డి శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి గా తన నామినేషన్ ను దాఖలు చేశారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్ కు మానవ హక్కుల కమిటీ చైర్మన్ బాలు అక్కిస వెంట రాగా కార్యకర్తలు నడుమ నిరాడంబరంగా నామినేషన్ సమర్పించారు ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేశ వ్యాప్తంగా ప్రభుత్వాలు తమ పాలనలో అల్లకల్లోలం సృష్టిస్తూ సామాన్యులను ఇబ్బందులు పాలంజేస్తున్నారని ఏజన్సీ లో కుంటుబడుతున్న విద్యా వైద్య అటవీ హక్కుల చట్టాలు అమలు చేయలేక పోతున్న దని అదే విధంగా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్న సమయంలో విప్లవ పార్టీలు అన్నీ ఏకమై బూర్జువ పార్టీలను ఓడించి గిరిజనులకు రక్షణగా నిలవటానికి కమ్యూనిస్ట్ పార్టీలను గెలిపించాలని కోరారు.

అప్పలనర్సను గెలిపించుకోవాలి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ నారవామండి గొంది గ్రామంలో సిపిఎం పార్టీ అరకు పార్లమెంటు అభ్యర్థి అప్పలనర్సకు మద్దతుగా సిపిఎం పార్టీ సభ్యులు పి సూరిబాబు, పి నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం పార్టీ అరకు పార్లమెంటు అభ్యర్థి పాచిపెంట అప్పల నరస గారికి గెలుపు కొరకే మన పోరాటాలు, మన హక్కులు చట్టాలు రక్షింపబడాలంటే ఉద్యమ నాయకులు మంచి పోరాడే పోరాటం నాయకుడు అప్పలనర్సను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రకమంలో పి రాము, కె.బలరాం, రామకృష్ణ, జలంధర్, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వచ్చే నెల 11న జాతీయ లోక్ అదాలత్

రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు

విశాలాంధ్ర-బెలగాం : వచ్చే నెల 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు తెలిపారు. శనివారం పార్వతీపురం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం కోర్టు ప్రాంగణంలో జరుగుతుందని, కక్షిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ కేసులను రాజీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాజీ చేసుకోవడం వలన సమయం, డబ్బు ఆదా చేసుకోవచ్చని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెండింగ్ కేసులను రాజీ చేసుకోవాల్సిందిగా కోరారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా సాధ్యమైనంత మేరకు కేసులను రాజీ చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్, ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ డి. సౌజన్య, బార్ కౌన్సిల్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థులను గెలిపించుకోవాలి : కొల్లి సాంబమూర్తి

విశాలాంధ్ర-కొమరాడ : శనివారం నాగవల్లి ఆవల ఉన్న పలు పంచాయతీలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు హెచ్ రామారావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ 2024 సంవత్సరం మేలో జరిగే ఎన్నికల్లో బిజెపి, దానీ మిత్రపక్షాలకు తగిన బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా సాంబమూర్తి అన్నారు.. ఎందువల్ల అంటే ఈరోజు దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు, బిజెపి మత విద్వేషాలను ప్రజల్లో తీసుకొస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో క్రిస్టియన్ ముస్లిం మైనార్టీల జీవనానికి పెను ముప్పు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఈ నేపథ్యంలో జరగనున్న ఎన్నికల్లో బిజెపి మిత్రులను ఓడించి దేశ రక్షణకు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు అలాగే ఈరోజు దళితులు గిరిజనులు మైనార్టీలు కార్మికులు రైతాంగం సమస్యల పైన బిజెపి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులుగా కురుపాం అసెంబ్లీకి స్థానానికి ముండంగి రమణ, అరకు పార్లమెంటరీ స్థానానికి పాచిపెంట అప్పనర్స పోటీ చేస్తున్నారని వీరికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎంపీగా పార్లమెంటుకి పంపించాలని ప్రజలకు కోరుచున్నాం.

11 మంది వాలంటీర్ల రాజీనామాలు ఆమోదం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని శనివారంనాడు 11 మంది వాలంటీర్లు రాజీనామాలు తనకు సమర్పించగా ఆమోదించినట్లు ఎంపీడీఓ ఎస్.ఈశ్వరరావు తెలిపారు. తామరకండి సచివాలయంపరిధిలో ఎనిమిదిమంది, పెదఅంకలం సచివాలయం పరిధిలో ముగ్గురు రాజీనామాలు అందజేయగా సత్వరమే ఆమోదించినట్లు ఆయన తెలిపారు ఇంతవరకు మండలంలో 19 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఇదిఇలాఉండగా మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచ తప్పక అమలు చేసేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. మండల స్థాయిలోతనతోపాటు తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై రాజేష్లు పర్యవేక్షణ చేస్తుండగా తమతోపాటు వివిధ తనిఖీల బృందాలు కూడా నిరంతరం తనిఖీలను చేస్తున్నారన్నారు.

22న కొత్తపల్లి గీత నామినేషన్

భారీ ఊరేగింపును సిద్ధం చేస్తున్న నేతలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : తెలుగుదేశం పార్టీ జనసేన బలపరిచిన బిజెపి అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ఈ నెల 22న నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు కార్లు, బైక్ ర్యాలీ తో పాటు ఊరేగింపును నేతలు సిద్ధం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని అరకు, రంపచోడవరం, పాడేరు, కురుపాం, సాలూరు, పార్వతీపురం మన్యం, పాలకొండ ప్రాంతాల నుంచి కూడా భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు కూడా కొత్తపల్లి గీత నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు కూటమి పార్టీల నేతలు ఓ ప్రకటనలో తెలిపారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటికే తొలి విడత ప్రచారం పూర్తి చేయగా ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఏపీలో ఈ ఐదేళ్లలో అభివృద్దేమీ జరగలేదని, ముఖ్యంగా ఏజెన్సీలోని గిరిజనుల జీవితాలు అలాగే ఉన్నాయంటూ గీత ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్నే గెలిపించాలని అభ్యర్థించారు. కొత్తపల్లి గీత ఎన్నికల నామినేషన్ దాఖల సమయంలో ఉమ్మడి పార్టీలకు చెందిన నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఆయా పార్టీలకు చెందినవారంతా హాజరవుతారన్నారు.

ఆరేళ్లు ఎమ్మెల్సీగా ఉండి సంధ్యారాణి సాలూరుకి ఏం చేశారు?

వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి.పద్మావతి

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : ఆరేళ్లు పాటు ఎమ్మెల్సీ ఉండి సాలూరు నియోజకవర్గం లో సంధ్యారాణి చేసిన అభివృద్ధి చూపాలని వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి.పద్మావతి డిమాండ్ చేశారు. శుక్రవారం నామినేషన్ అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి రాజన్నదొర చేయలేదు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి(2014-19) గా ఉన్న సమయంలో సాలూరు అభివృద్ధి కోసం ఎమ్మెల్సీగా ఉన్న మీరు ఎన్నికోట్లు నిధులు తీసుకువచ్చారో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఒక్క గ్రామానికి అయిన రహదారి సౌకర్యం కల్పించారా? అని ప్రశ్నించారు. తాగునీటి సమస్య అయిన తీర్చారా అని ప్రశ్నిస్తున్నానన్నారు.అలాగే 2014-19 మధ్య నియోజకవర్గం మంజూరు అయిన ఫింఛన్ లు ఎన్నో తెలపండి అన్నారు.సాలూరు నియోజకవర్గ అభివృద్ధి పై చర్చ కు రమ్మని డిప్యూటీ సిఎం రాజన్నదొర పలుమార్లు కోరిన తెదేపా వారు స్పందించలేదన్నారు.బహిరంగ చర్చకు రాకపోయినా విలేఖరుల సమావేశంలో అయిన పైన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండన్నారు.స్థానిక తహశీల్దారు కార్యాలయానికి 50 లక్షలు నిధులు మంజూరు చేయించి 7-12-2012న రాజన్నదొర శంకుస్థాపన గావిస్తే తెదేపా ప్రభుత్వం కట్టించింది అని చెప్పడం సిగ్గుచేటన్నారు. సాలూరులో వంద పడకల ఆసుపత్రి,కందులపదం బ్రిడ్జి లాంటి పలు అభివృద్ధి పనులకు 2019 ఎన్నికల ముందు హడావుడి గా టెంకాయలు కొట్టారే తప్ప నిధులు మంజూరు చేయలేదన్నారు.ఒకవేళ చేసి ఉంటే నిధులు విడుదల చేసిన జీఓ కాపీని ఇవ్వగలరా అని అడిగారు. 2019 ఏప్రిల్ లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఫిబ్రవరిలో హడావుడి గా శంకుస్థాపన చేయడం ప్రజలను మభ్యపెట్టడానికే అని స్పష్టంగా అర్ధమవుతుందన్నారు. సంధ్యారాణికి మతి భ్రమించింది కాబట్టే బిసిల దగ్గర బిసినని, ఎస్టీల దగ్గర ఎస్టీనని చెప్పుకుంటున్నారన్నారు. కులం కోసం రాజన్నదొర మాట్లాడితే సంధ్యారాణి ఉలిక్కిపడటం చూస్తుంటే కులం విషయంలో పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అలాగే శనివారం కరాసువలస పంచాయతీ కరకవలస,దత్తివలస గ్రామాలలో వైకాపా అభ్యర్థి రాజన్నదొర ను గెలిపించాలని జిల్లా గ్రంధాలయ చైర్పర్సన్ రెడ్డి పద్మావతి, వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అక్రమ మద్యం విక్రయించిన వారిపై బైండోవర్ కేసు నమోదు

విశాలాంధ్ర.-వి. ఆర్. పురం. అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖపల్లి , చొపెల్లి , కన్నాయిగూడెం , గ్రామాలలో 2024 సాధారణ ఎన్నికలలో భాగముగా మద్యం అమ్ముతున్న వారిపై ఎస్ఈబి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసాద్, ఐదుగురిని పట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళ్ళగా రేఖ పల్లి గ్రామానికి చెందినవారు ఇద్దరు , చొపెల్లి గ్రామానికి చెందినవారు ముగ్గురు వీరికి తాసిల్దార్ సయ్యద్ మౌలానా పజిల్ ఆధ్వర్యంలో ఎస్ఇసి 110(ఈ) సిఆర్పిసిను అనుసరించి 50,000/- పూచికత్తుపై బైండోవర్ చేయడమైనదనీ తాసిల్దార్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
డుంబ్రిగుడ, కొయ్యూరు
సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి
7989138129,7386603589

వెంకటాపురం గ్రామంలో అమ్మనరావు ఆధ్వర్యంలో సమావేశం

విశాలాంధ్ర-గరుగుబిల్లి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామంలో శనివారం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వై.అమ్మనరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై అమ్మనరావు మాట్లాడుతూ ఎటువంటి తగాదాలు, వ్యక్తిగత తగాదాలు, ఘర్షణలకు, దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియకు విఘాత%శీ% కలిగిస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహ కరించాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలుపడి పోలీస్ స్టేషన్‌లు, కోర్టులు చుట్టూ తిరగవద్దని హితవు పలికారు. ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈసమా వేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-రంపచోడవరం : ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలు నివారణ విషయాలపై అవగాహన కల్గి ఉండాలని రంపచోడవరం అగ్ని మాపక అధికారి గంటన్నదొర కోరారు. స్థానిక కస్తూరి భా గాంధీ విద్యాలయంలో అగ్ని మాపక వారోత్సావాల ముగింపు కార్యక్రమంను నిర్వహించారు. సాదారంగా సంభవించే అగ్ని ప్రమాదాలను తాము ఎలా నివారిస్తామో వివరించారు. అగ్ని మాపక యంత్రాలపై అవగాహన కల్గించారు.

ఘనంగా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, బీజేపి ఉమ్మడి పార్టీల ఎంపీఅభ్యర్థి కొత్తపల్లి గీత కుమారుడు తేజ, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు ఆధ్వర్యంలో కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో టీడీపీ, బీజేపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఓదార్పుతో స్నేహానికే అర్థం చెప్పిన చిన్ననాటి స్నేహితులు

విశాలాంధ్ర-పాచిపెంట : వారి స్నేహానికి అవధులు లేవు వారి ప్రేమానురాగాలకు పరిమితులు లేవు అదే 19 86- 87 పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు స్నేహబంధం నిజంగా ఆదర్శం. ఓదార్పుతో చిన్ననాటి స్నేహానికి ఆర్థిక సహాయం అందించి చెప్పిన అర్థం. వారందరు లాగా కలుసుకొని సొల్లు కబుర్లు చెప్పుకోరు వారి అంతస్తులను పెంచుకోరు కలెక్టర్ అయిన కళాసు అయినా ఒకటే అని నిరూపిస్తున్నారు ఆ చిన్ననాటి స్నేహితులు. పాచిపెంటకు చెందిన చిన్ననాటి స్నేహితులు అప్పుడప్పుడు కలయికతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమకంటే వెనుకబడిన స్నేహితులను ఎలా ఆదుకోవాలని ఎలా ఆదరించాలని నిత్యం తపన పడుతూ ఉంటారు. తాతలు అయిన వయసులో కూడా వారు చిన్ననాటి స్నేహానికి చూపించిన మధురానుభూతి అదే వారి చిన్ననాటి స్నేహానికి నిదర్శనం. స్నేహితులతో తన గొప్పలు చెప్పుకొని భుజాలు ఎగరేసే ఈ రోజులలో ఉన్నత హెూదాలో ఉండి ఆటో డ్రైవర్ సైకిల్ మెకానిక్ అయిన చిన్ననాటి స్నేహితులు అకాల మరణం చేస్తే మేమున్నా మంటూ భరోసా ఇచ్చి ఆదుకున్న ఆ చిన్ననాటి స్నేహితుల కోసం ఎంత చెప్పినా తక్కువే. ఒకరు ప్రముఖ వైద్య నిపుణులు మరడాన శంకరరావు మరో ఇద్దరు రాజకీయాలలో ఉన్నత శిఖరాలను అందుకున్న దండి శ్రీనివాసరావు డోల బాబ్జి మిగతావారు ఇతరత్రా ఉద్యోగాలలో వ్యవసాయ పనులలో జీవనం సాగిస్తున్నారు. అయితే పాచిపెంటకి చెందిన గడుతురు చిన్న సాసుబిల్లి ప్రసాదరావు మరణ వార్త విన్న ఆ స్నేహితులు మనసులు కరిగిపోయాయి వారికి కలిగిన ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబాలకు మేమున్నామంటూ ధైర్యాన్ని అందించారు. అందుకే అంటారు స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ఒక దగ్గర చదువుకున్న తమ పాత జ్ఞాపకాలతో వారు కలుసుకుంటున్న తీరు వారు తమ చిన్ననాటి స్నేహితుల మధ్య చూపిస్తున్న ఆదరాభిమానాలుకు నిజంగా జోహార్లు. అప్పటి స్నేహితులందరినీ సమన్వయ పరుస్తూ ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసిన మద్ది తామస్ (బోడియ్య)కు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు అయిన యజ్ఞ పరపు గౌరీశ్వరరావు నల్లి గోవిందరావు సామురతు సూర్యనారాయణ లకు కూడా అభినందనలు తెలియజేశారు. మహిళలైన శైలు ఉష శ్యామల లక్ష్మి రమాదేవి జ్యోతి తమ వంతు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఇలాగే కలకాలం కొనసాగాలని కోరుకుంటూ చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. వీరు చూపించిన ఆదరాభిమానాలకు ఆ కుటుంబీకులు ఆనందం అలవి కాదు.

ఎండలని కూడా లెక్క చేయకుండా అభ్యర్థుల ప్రచారం

విశాలాంధ్ర-పార్వతీపురం : ఎన్నికల ప్రచారవ్యవధి తక్కువగా ఉండడంతో ఎండనక,రాత్రనక, పగలనక ప్రచారాన్ని ముమ్మరంగాచేస్తున్నారు. 44డిగ్రీల ఉష్ణోగ్రతఉన్న లెక్క చేయకుండా తక్కువ సమయం ఉండటంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. ఎక్కడికక్కడ ఓటర్లు,నాయకులు ఇచ్చే మంచినీరు, మజ్జిగ, సోడా, డ్రింకులు, కొబ్బరి నీళ్లను వద్దనకుండా అభ్యర్థులు ఎండకు తట్టుకోలేక తాగడం గమనార్హం. ఎప్పుడు ఇటువంటి ఎండలుచూడలేదని అభ్యర్థులు చెప్పడం గమనార్హం.మరో వైపు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలుచేస్తుండడంతోపాటు వివిధ తనిఖీ బృందాలు నిరంతరంఅభ్యర్థులను అనుచరి స్తుండడంతో ఓటర్లను కలిసేటప్పుడు చాలా జాగ్రత్తలను తీసుకుంటున్నారు. శనివారంనాడు మండుటెండలో పార్వతీపురం పట్టణంలో ప్రచారంచేస్తున్న సమయంలో ఒక సోడా కొట్టు దగ్గరకు వెళ్లిన వైఎస్సార్సీపీ అభ్యర్థి జోగారావు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన అనంతరం,ఎండకు తట్టుకోలేక సోడాను కొని తాగడం గమనార్హం.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం. : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో సార్వత్రిక ఎన్నికలు సమిస్తున్న నేపథ్యం లో ఎన్నికల ప్రచారం లో భాగంగా 20.04.2024 అనగా శనివారం చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ఆర్సిపి మండల కమిటీ పాల్గొని మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య లు మాట్లాడుతూ, సముక్షేమ పథకాలు గెలిపిస్తాయనిరానున్న సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు దిశ, దశ నిర్దేశించ్చారు. పంచాయతీ పరిధిలోని ఓటర్లను అందరిని ఓటు వేసేటట్టు సచివాలయ కన్వీనర్ లు గృహసారదులు, వార్డు సభ్యులు బూత్ కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలని వారన్నారు,ఈ కార్యక్రమంలో జై సి ఎస మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు,మాజీ మండల కన్వీనర్ పోడియం గోపాలరావు, రాష్ట్ర నాయకులు ముత్యాల శ్రీను, సొసైటీ చైర్మన్ ముత్యాల మురళి,మండల నాయకులు ముత్యాల గౌతమ్,కాపారపు ఉమామహేశ్వర రావు, కోటం జాయిరాజు రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, ,మాజీ సర్పంచ్ కారం శివరావు,ఉప సర్పంచ్ గుటల సీతయ్య,బంధం రాజు,మోడెమ్ నరేష్ సచివాలయ కన్వీనర్ లు వద్దనాపు చిన రాజారావు, ముత్యాల జయరాజు, ముత్యాల, ముత్యాలరావు, నాగార్జున, ముత్యాల శ్రీధర్ బంధం నాగేశ్వరరావు, కాపారపు నాగు, గణిత్రి రామకృష్ణ,చింతరేవుపల్లి పల్లి,వెంకంపాలెం, పత్తిపాక, దర్భలంక, సున్నం మట్కా తుష్టివారి గూడెం,గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పాలకొండ.. హై రిస్క్ గర్భిణీల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు ఆదేశించారు. పాలకొండ, వీరఘట్టం మండలా లకు చెందిన పిహెచ్సిల వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని పాలకొండలో శనివారం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణీ నమోదు జరిగినప్పటి నుండి ప్రసవం జరిగేవరకు పూర్తిస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ ఉండాలని,మొదటి త్రైమాసికంలోనే గర్భిణీల రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తద్వారా త్వరగా వైద్య పరీక్షలు జరిపి హైరిస్క్ గర్భిణీలకు గుర్తించవచ్చని తెలిపారు. నమోదు సమయంలో గర్భిణీ ఆధార్ కార్డులో వివరాలు,బ్యాంక్ అకౌంట్ వివరాలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు. అందువల్ల వారికి మొదటి కాన్పుకు, ఆడబిడ్డ పుట్టిన రెండవ కాన్పుకు పిఎంఎంవివై పథకం ద్వారా రూ. 5000/- వారికి జమ అవుతాయన్నారు. జెఎస్ వై ద్వారా రూ.1000/- జమ అవుతాయన్నారు. ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివరాలు మాతా,శిశు సంరక్షణ కార్డులో పూర్తి స్థాయిలో నమోదు చేసి సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేయాలని, తద్వారా గర్భిణీల ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షణ చేయవచ్చన్నారు. అసాధారణంగా గుర్తించిన పరీక్షల నివేదికలను బట్టీ హైరిస్క్ గర్భిణీలను గుర్తించి,ప్రసవం పూర్తయ్యేవరకు సరైన వైద్యం అందజేస్తూ, పర్యవేక్షణ జరగాలన్నారు.పిహెచ్సి ల్లో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. కాన్పు తర్వాత శిశు ఆరోగ్య పర్యవేక్షణ పై దృష్టి సారించాలన్నారు. బిడ్డ బరువు,టీకాలు,శ్వాస ప్రక్రియ తదితర వాటిపై నవజాత శిశువుల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్రిజం10 పక్కగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో రక్తహీనతగా ఉన్న వారిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వేసవి రీత్యా వడదెబ్బ, డీ హైడ్రేషన్ ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. డ్రైడే పక్కగా నిర్వహించి దోమలు వృద్ధిచెందే ప్రదేశాలను నిర్మూలించాలన్నారు. దీర్ఘకాలిక రోగులు, టిబి వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఎఫ్డిపి,ఆరోగ్య సురక్ష,కంటి వెలుగు కార్యక్రమా లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ఎం.నారాయణ రావు, డిఎంఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు, ఆర్బీఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్, ఎఫ్డిపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి జగదీశ్వర్‌ని గెలిపించుకుందాం

డబల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-కొమరాడ : కురుపాం నియోజవర్గంలో నిజమైన గిరిజనురాలు, కూటమి అభ్యర్థులు తోయిక జగదీశ్వరీ ను ఎమ్మెల్యే గా గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా. శనివారం అర్తం ,అర్తం గదబవలస అర్తం సీతమాంబపురం దుగ్గి కొటిపాం ,కోటిపాం కొత్త కాలనీ ,దేవుని గుంప, గుమడ ,సీతమాంబపురం గ్రామాల్లో టిడిపి పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అర్తం గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకల్లో భాగంగా కార్యకర్తలు నాయకులు మధ్య కేకు కటింగ్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వీరేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో డబ్బులు ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన సుమారు ఐదేళ్ల లో రాష్ట్రం 20 ఏళ్ల అభివృద్ధి వెనుకకు వెళ్ళిందని అన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మద్యం వ్యాపారంగా చేసుకుని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. కురుపాం నియోజవర్గం ఇప్పటికే రెండుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి పాలన అందించిన పాముల పుష్ప శ్రీవాణి నియోజకవర్గ అభివృద్ధి మాట పక్కన పెట్టి సొంత అభివృద్ధి చెందిందని అన్నారు కొమరాడ మండలంలో దీర్ఘకాల సమస్యగా ఉన్న పూర్ణపాడు లాభేసు వంతెన సమస్యను కనీసం పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు. ఈ వంతెన పూర్తవుతుందని ఎంతో ఆశపడ్డ గిరిజనులకు తీవ్ర నిరాశ మిగిలిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంతెనను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకొక వైపు ఎనిమిది ఏళ్లకు పైగా ఏనుగుల గుంపును తరలించేందుకు వైసిపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్లేదని అన్నారు. కనీసం ఏనుగులు వల్ల నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇచ్చే పరిస్థితిలో కూడా వైసీపీ ప్రభుత్వం లేదని గుర్తు చేశారు. అలాగే టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు సబ్సిడీపై రుణాలు పైపులు వ్యవసాయ పనిముట్లు అందజేసిన ఘనత టిడిపికే చెల్లుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రాయితీలు మాటే లేని పరిస్థితి వచ్చిందని అన్నారు. కాబట్టి నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఉమ్మడి అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రావు అరుకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవ కోటి వెంకట నాయుడు మాజీ వైస్ చైర్పర్సన్ సుదర్శన్ రావు స్థానిక సర్పంచ్ గాజుల శ్రీనివాస్ ఎంపిటిసి గంట వెంకటనాయుడు, సర్పంచ్ వై సర్పంచ్ శంకర్రావు, బురిడీ వేణు మరుదా నా కృష్ణమూర్తి బొంగు బాలాజీ బత్తుల శీను టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొట్నాపల్లి నల్లరాయి క్వారీని శాశ్వతంగా రద్దు చేయాలి!

విచారణ పేరుతో కాలయాపన చేస్తూ ప్రజల జీవితాలతో ఆటలు
ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం !!
భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) డివిజన్ కమిటీ కార్యదర్శి అరుణ పేరిట లేఖ విడుదల

విశాలాంధ్ర-జి మడుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కొట్నాపల్లి పంచాయితీలోని కొత్తవలస, చక్రపుట్, మారెల, సువ్వపాడు, మత్స్యపురం, పందిమెట్ట, పెద్దగరువు గ్రామాలు అలాగే తాడేపుట్టు పంచాయతీకి చెందిన యు. బోడాపుట్ గ్రామాల ప్రజలు, గ్రామ సర్పంచి, ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు అంతా కలసి కొట్నాపల్లి, కొత్తవలస గ్రామాల రైతుల భూముల్లో అక్రమంగా నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మార్చి 17న సంతకాలతో గ్రామ సభ తీర్మాణాన్ని ప్రకటించారు. స్పందన కార్యక్రమంలో కూడా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసారు. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించిన సబ్ కలెక్టరు గారి స్పందన ఏమిటంటే క్వారీ పనులను తాత్కాలికంగా నిలిపివేసి విచారణ జరుపుతామని చెప్ప చేతులు దులుపుకున్నారు. బాధిత గ్రామాల ప్రజలంతా క్వారీ పేలుళ్ళ వలన తమ ఇళ్ళ పైకప్పులు, గోడలు బీటలు వారి కూలిపోవడానికి సిద్ధంగా వున్నాయనీ, నీళ్ళు ఇంకిపోయాయనీ, తాగునీరు కలుషితం అయిపోయిందనీ, పంట భూములు నాశనం అయ్యాయనీ, పర్యావరణం కాలుష్యం అయ్యి రోగాలబారిన పడి చనిపోతున్నామనీ ఐటీడీఏ పీవో జిల్లా కలెక్టరు, జిల్లా మైనింగు అధికారులు తక్షణమే స్పందించి క్వారీని నిలిపివేయమని కోరారు. కానీ ఇవేవీ పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం, అధికార పార్టీ నాయకులు, మైనింగ్ మాఫియా, పోలీసులు అంతా కుమ్మక్కై ఈ క్వారీ కోసం భూములను లీజుకు తీసుకున్న బానోతు రవీందర్ కు అన్ని రకాల అండదండలందిస్తూ, ప్రజలు చేసిన ఫిర్యాదులు, డిమాండ్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, విచారణ పేరుతో కాలయాపన చేస్తూ ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. 2021 డిసెంబరులో ఈ భూములను లీజుకు తీసుకున్నప్పుడు ప్రజలకు, భూములకు ఎటువంటి నష్టం జరగదనీ, 3 సంవత్సరాలు మాత్రమే పనులు జరిపుతామనీ, లీజుకు తీసుకున్న భూములకు గాను రైతులకు డబ్బులు చెల్లిస్తామనీ, నీటి సమస్య పరిష్కారం కోసం బోర్లను, ఇంటింటికీ కొళాయిలను వేస్తామని, క్వారీ పనులు పూర్తయ్యాక ఎవరి భూములు వారికి యధాతధంగా చదును చేసి ఇస్తామని క్వారీ నిర్వహకులు మోసపూరితంగా హామీలు ఇచ్చారు. కానీ ఇవేవి ఆచరణలో అమలు చేయలేదు. వీరి మోసపూరిత వాగ్దానాలకు వ్యతిరేకంగా, క్వారీని శాశ్వతంగా రద్దు చేసేవరకు ప్రజలు పోరాడాల్సిందిగా పిలుపునిస్తూ వీరి పోరాటానికి వీ.ఏ.ఏ డివిజన్ కమిటీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నదని, ప్రజల వ్యవసాయ భూముల్లో, నివాస స్థలాల్లో ఎటువంటి పరిశ్రమలు, కట్టడాలు, క్వారీల వంటివి నిర్వహించకూడదని చట్టాలు, నిబంధనలు వున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ప్రజల సంక్షేమం పట్ల, ఆరోగ్య బద్రత పట్ల, ప్రజల ప్రాణాల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంతో వుంటూ కోట్ల సంపాదనే లక్ష్యంగా ప్రజలు నివసించే స్థలాల్లో ఇటువంటి క్వారీలకుఅనుమతులు ఇచ్చిన సంబంధిత అధికారులపై, ఇందులో భాగస్వామ్యం వున్న అధికార పార్టీ నాయకులపై, క్వారీని నిర్వహిస్తున్న బానోతు రవిందర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని,నల్లరాయి క్వారీ కోసం తీసుకున్న భూమి లీజు ఒప్పందాలను రద్దు చేయాలని, ఆ లీజు ఒప్పంద పత్రాలను రైతులకు అందజేయాలని, లీజుకై ఇస్తామన్న బకాయి డబ్బులను రైతులకు వెంటనే చెల్లించాలని, దెబ్బతిన్న రైతుల భూములను యధావిధిగా చదును చేసి ఎవరి భూములు వారికి అప్పగించాలని,ఇప్పటి వరకూ జరిగిన ఆస్తి, పంట, పశుసంపద నష్టాలకు పరిహారం చెల్లించాలని, ప్రజల నీటి సమస్య పరిష్కారం కోసం వేస్తామన్న బోర్లు, ఇంటింటికీ కొళాయిలు వెంటనే ఏర్పాటు చేయాలని,క్వారీ ప్రభావిత గ్రామాలలో తక్షణమే మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్యం అందించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) విశాఖ-అల్లూరి-అనకాపల్లి (వీఏఏ) డివిజన్ కమిటీ కార్యదర్శి అరుణ పేరిట స్థానిక విలేకరులకు ఓ లేఖను మావోలు విడుదలచేశారు.

గొట్టివలసలో వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఎండల తీవ్రత దృష్ట్యా ఆయా గ్రామాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-గరుగుబిల్లి : ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారు లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈమేరకు ఉపాధి హామీ పథకం ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఉపాధిహామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామని క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ తెలిపారు. రోజురోజుకు ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో నీడ నిమిత్తం స్థానికంగా లభ్యమయ్యే వనరులను వినియోగించుకుని చిన్నచిన్న శాలలను ఏర్పాటు చేశామన్నారు.

ప్రతి పేదవాడు సంతోషంగా జీవించాలంటే మళ్ళీ వైకాపా ప్రభుత్వం రావాలి : సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రతి పేదవాడు సంతోషంగా జీవించాలంటే మళ్లీ వైకాపా ప్రభుత్వమే అధికారంలోకి రావాలని, జగనన్నే ముఖ్యమంత్రి కావాలని, అందు కోసం వైకాపా బలపరిచిన పాడేరు శాసనసభ, అరకు ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేయుచున్న మత్స్యరాస విశ్వేశ్వర రాజు, గుమ్మ తనూజ రాణి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండలంలోని స్థానిక పంచాయతీకి చెందిన చిన్నగెడ్డ, కందుల గాది గ్రామాలలో వాలంటీర్ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి లతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న గడచిన ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రతి పథకాన్ని లబ్ధిదారుని చెంతకు చేర్చిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పక్షపాతిగా ప్రతి ఒక్క కుటుంబానికి మేలు చేశారన్నారు. అవినీతి రహిత పాలన అందించడంతోపాటు ప్రతి లబ్ధిదారునికి వ్యక్తిగత ఖాతాలో నగదు జమ చేసిన ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు పాడేరు అరకు శాసనసభ స్థానాలతో పాటు పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. సంక్షేమం పొందిన ప్రతి ఒక్కరూ వైకాపా అభ్యర్థులను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు చిట్టి బాబు, వెంకట లక్ష్మి, రాణి, కామాక్షి ఎస్ సి సెల్ అధ్యక్షులు నాగేష్, ఎస్ సి సెల్ మహిళా అధ్యక్షురాలు సోమరాజు, పార్టీ నాయకులు దారబాబు, అప్పారావు, రాంబాబు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మన్యంలో మారని పరిస్థితులు

కేంద్రం నిధులిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఉమ్మడి విశాఖ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాన్ని కలుపుతూ నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామ జిల్లా గిరిజనులకు ప్రత్యేక జిల్లాగా పేరుగాంచింది తప్ప పరిస్థితులలో ఏమాత్రం మార్పు రాలేదు. అరకులోని పర్యాటకుల ప్రాజెక్టులు నిరాధరణ, నూతనంగా రాని ప్రాజెక్టులతో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా అదే రకమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అరకు నియోజకవర్గం మండలాల్లో పీహెచ్సీల పరిస్థితి, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నిర్వహణలో అనేక సమస్యలు సమస్యలు తాండవిస్తూ అక్కడ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఏజెన్సీలోని అభివృద్ధి కొన్నాళ్లుగా పడకేసినప్పటికీ, సార్వత్రిక ఎన్నికలు రావడంతో గిరిజనులంతా ఇప్పుడు వాటిపై చర్చించుకుంటున్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మీకేమైనా చేసిందా అంటే లేదనే అంటు న్నారు. ప్రత్యామ్నాయం ఏంటంటే మా ప్రత్యామ్నాయంగా బిజెపి ఉమ్మడి పార్టీలను అభ్యర్థులను చూపిస్తున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సుమారు 1.20లక్షల మంది కనీస అవసరాలకు తీరక ఇబ్బందులు పడు తున్నారు. తమ బాధల్ని చెప్పుకొనే నాథుడే దొరకలేదంటున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం కోసం తమ ప్రభుత్వం చాలా ఖర్చు చేశామని వైసీపీ నేతలు చెబుతున్నా ఆ మేరకు ఫలితాలేవీ కనిపించలేదని స్పష్టం చేస్తున్నారు. ఉదాహరణకు అల్లూరు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాలలో సవాలక్ష సమస్యలున్నాయి. ఈ పాఠశాలను నూతన భవనంలోకి మార్చి రెండేళ్లవుతున్నా కనీస సౌకర్యాల్ని మాత్రం ఏపీ ప్రభుత్వం కల్పించలేకపోయింది. తాగునీటి ప్లాంట్ పనిచేయడం లేదు. దీంతో వాటర్ బాటిళ్లను కొనుక్కోవాల్సి వస్తోంది. డ్రెయినేజీ లేదు. విద్యుత్ సరఫరా పోతే జనరేటర్ ఆన్ చేసే నాథుడూ లేడు. టీచర్లంతా వ్యక్తిగత పనులు చూసుకుంటారు. ఇది కేవలం ఓ ఉదాహరణే అని, ఏజెన్సీలోని ఏమూల చూసినా గురుకులాల పరిస్థితీ అంతేనని, నిధుల్లేక నీరసించిపోతున్నాయని అక్కడి సిబ్బందే చెబుతున్నారు. విద్యార్థులకు నెలనెలా అందాల్సిన కొబ్బరి నూనెకు కూడా హాస్టల్ విద్యార్థులు కంగారు పడుతున్నారు.

ఒకే ఒక్కటి ప్రారంభించేసి ఏపీలో 15వైద్యశాలలంటూ వైసీపీ నేతలు డప్పు కొట్టుకొంటున్నారు. కేంద్రం నిధులిస్తే తమ పథకాలంటూ గొప్పలు చెప్పుకొనే నేతలు చివరకు ఉచితంగా ఇచ్చే బియ్యం విషయంలోనూ ఏపీ ప్రభుత్వం తమ పబ్లిసిటీ చేసుకుంటోంది. ఒక్క చోట కూడా ప్రధాని మోడీ బొమ్మగానీ, కేంద్ర ప్రభుత్వ లోగో కానీ లేకపోవడంతో ఆ మధ్య బీజేపీ నేతలు ఎక్కడికక్కడ ఆందోళనకు దిగారు. ఇళ్ల నిర్మాణాల్లోనూ ఇదే పరిస్థితి. 35లక్షల మేరకు ఇళ్ల నిర్మించామని చెబుతున్నా ఒక్క చోట కూడా పూర్తిస్థాయిలో గృహ ప్రవేశాలు జరపని పరిస్థితి. కొన్నిచోట్ల పిచ్చి మొక్కలు అలాగే ఉన్నాయి. ఇక వైద్య కళాశాలల పరిస్థితి చెప్పనలది కాదు. అనకాపల్లి వంటి చోట ప్రభుత్వ విభాగాలున్న చోటే వైద్య కళాశాలలంటూ చెప్పుకొని రావడంతో అప్పట్లో ఉద్యమాలు కూడా జరిగాయి. కళాశాల నిర్మాణాలేవీ పూర్తికాకుండానే ఏపీలో వైద్య కళాశాలల ఏర్పాటు మా గొప్పేనంటూ వైసీపీ నేతలు జబ్బలు చరుచుకుంటున్నారు. ఏజెన్సీలోని మారుమూల గిరిజన గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లవుతున్నా రోడ్లు, మంచినీరందించలేని నేతలు వైద్యం ఎలా కల్పిస్తారని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. డోలీ మోతల నుంచి తమను ఎప్పుడు విముక్తి కల్పిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ పార్టీ వైపు గిరిజనుల మొగ్గు చూపుతున్నారు.

కొత్తపల్లి గీతకు విశేష ఆదరణ : అరకు పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే ఆమె సాలూరు, పార్వతీపురం, అరకు, రంపచోడవరం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించేసిన గీత తాజాగా కురుపాం, గరుగుబిల్లి ప్రాంతాల్లో అక్కడి కూటమి అభ్యర్థి జగదీశ్వరి తరఫున ప్రచారం చేపట్టారు. కూటమి అభ్యర్థుల్ని గెలిపిస్తే కలిగే లాభాల్ని వివరించారు. విద్యావేత్త, గతంలోనూ ఒకసారి ఎంపీగా పని చేయడం, కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండడంతో గీతకు కలిసొచ్చే ప్లస్ పాయింట్లుగా చెబుతున్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏజెన్సీలోని గిరిజనులకేమీ చేయలేకపోయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడితే నిధుల లేమి ఉండబోదని కొత్తపల్లి గీత హామీ ఇస్తున్నారు. దీంతో గిరిజనులు కూడా తమను నిర్లక్ష్యం చేసిన వైసీపీ వద్దని, అభివృద్ధి కాంక్షిస్తున్న కొత్తపల్లి గీతమ్మే కావాలంటూ ఆమెకు మద్దతు పలుకుతున్నారు.

మరో కామ్రేడ్‌ను కోల్పోయిన సిపిఐ

-సీపీఐ సీనియర్ నాయకుడు గొంతిన నూకినాయుడు ఇక లేరు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీనియర్ నాయకుడు కామ్రేడ్ నూక నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. గొంతిన నూకినాయుడు 1982 1984 మధ్యకాలంలో ఎ ఎం. ఎ. ఎల్ కళాశాలలో లగుడు ఎర్రమనాయుడు తో పాటు అనేక ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి ఉద్యమాలలో సురుకుగా పాల్గొని బారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఆకర్షితులై పార్టీ సభ్యత్వం పొంది తన స్వాగ్రామమైన లింగంపేట గ్రామమైన గోలుగొండ చుట్టుప్రంకల గ్రామాలలో జరిగిన భూ పోరాటాల్లో క్రియాశీలక కార్యకర్తగా పనిచేశారు. అనంతరం బ్రతుకు తెరువుకుకై ఉమ్మడి విశాఖ జిల్లా పాడేరు లో ఆర్టీసీలో లో కాంట్రాక్ట్ వర్కులు చేస్తూ, ఎంతోమంది ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులకు ఆర్థిక సహకతలు అందిస్తూ విద్యార్థి ఉద్యమ బలోపేతానికి తోడ్పడిన వ్యక్తి. అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విశాఖ మన్యం లో నిర్వహించిన భూ పోరాటల్లో బాక్సైట్, లేటరైట్ వంటి మైనింగ్ త్రావ్వకాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. చింతపల్లి నియోజకవర్గం సిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన గొల్లేటి దేముడు కి అత్యంత సన్నిహితుడు గా, దేముడు చనిపోయినంతవరకు తనతోనే నిలిసిన వ్యక్తి. అలానే సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ నారాయణ, రాష్ట్ర సహాయక కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి తో కుడా అత్యంత సన్నితంగా మెలిగిన వ్యక్తి. అలానే ఏఐటీయూసీ లో కూడా కార్మిక ఉద్యమాలలో కూడా నిబద్ధత గల కార్యకర్తగా నిలిచారు.కొద్ది రోజులు నుండి ఆరోగ్యం బాగోక అనారోగ్యం బారిన పడటం జరిగింది. ఆరోగ్యం పూర్తిగా క్షీణించి 19 వ తేదీన తన నివాసం అయిన లింగంపేట లో తుది శ్వాస విడవటం జరిగింది. దీంతో సీపీఐ ఒక సీనియర్ కార్యకర్త ను కోల్పోయిందనీ ఆ పార్టీ నాయకులు తమ సానుభూతి తెలిపారు.

నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యాసంస్థలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం శ్రీచైతన్య పాఠశాలలో జాతీయస్థాయి సైన్స్ ప్రాజెక్టులో మూడవ స్థానాన్ని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా నేషనల్ ఒలింపియాడ్ లో విద్యార్థులు వివిధ కేటగిరీల్లో ట్యాబ్లు, స్మార్ట్ వాచీలు, రెడ్ బోల్ట్ బ్యాక్ ప్యాక్, లంచ్ బాక్స్, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్, జామెంట్రీ బాక్స్‌లను విద్యార్థులు సొంతం చేసుకున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో స్కూల్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎజిఎం సురేష్, ఆర్ఐ శ్రీనివాసరావు, కోఆర్డినేట్ బాలరాజు, ప్రిన్సిపాల్ జగదీష్, డీన్ సుదర్శన్, సి.బ్యాచ్ ఇంచార్జ్ రవికుమార్, నాసా ఇంచార్జ్ రామకృష్ణ, ఐ.ఎన్.టిఎస్ఓ ఇంచార్జ్ గౌతమి, ఎఓ రామకృష్ణ, ప్రైమరీ ఇంచార్జ్ సంధ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలత, విద్యార్థులును అభినందించారు.

కురుపాం ఎంఎల్ఏ అభ్యర్థికి అభినందనలు తెలిపిన జయమణి

విశాలాంధ్ర-పార్వతీపురం : మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పాముల పుష్పశ్రీవాణికు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరారు. జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలలో వైఎస్ఆర్సిపి విజయం తధ్యమని ఆమె తెలిపారు.

50 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-దేవీపట్నం : శ్రీ రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమహేంద్రవరం వారిచే దేవిపట్నం మండలం పోతవరం గ్రామంలో వైద్య శిబిరంలో సుమారు 50 మంది వైద్య సేవలు పొందినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానంద మహరాజ్ తెలిపారు, ఈ వైద్య శిబిరంలో రోగులకు డాక్టర్ రాయుడు శ్రీనివాస్ వైద్య సేవలు అందించి అవసరమైన 25 మందికి రక్త పరీక్షలు చేసినట్లు స్వామీజీ తెలిపారు, ప్రతినెల మూడవ శుక్రవారం పోతవరం గ్రామంలో వైద్య శిబిరం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని స్వామీజీ కోరినారు, ఈ వైద్యశిబిరంలో డాక్టర్ రాయుడు శ్రీనివాస్ రామకృష్ణ మిషన్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

చెల్లంనాయుడువలసలో ఆలయ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని చెల్లంనాయుడువలస గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డిజిఎస్వి త్రినాథ, నాగరత్నం కుటుంబసభ్యులు నిర్మించన శ్రీశ్రీశ్రీ కాశివిశ్వేశ్వర స్వామి ఆలయప్రతిష్ట ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గణపతిపూజ మహాసంకల్పం భక్తులందరిచే కంకణ ధారణ పుణ్య ప్రవచన రుత్వికులకు దీక్ష వస్త్ర సమర్పణ వంచకర్యప్రాసన బ్రహ్మశ్రీ గన్నవరపు కామేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామంలోగల భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.